# అహం వీడితేనే అభివృద్ధి

## నేను వినాశనానికి.. మనం వికాసానికి!

ఆధునిక కాలంలో మనిషి సాంకేతికతతో ప్రపంచాన్ని జయిస్తున్నాడు కానీ, తనలోని అహాన్ని మాత్రం గెలవలేకపోతున్నాడు. మేధస్సుతో ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతున్నా, మనసు దగ్గరకు వచ్చేసరికి నేను అనే సంకెళ్లలో బందీ అవుతున్నాడు. సమాజంలో ఏ రంగంలోనైనా ఉన్నత స్థానానికి చేరడం ఒక ఎత్తు అయితే, అక్కడ స్థిరంగా కొనసాగడం మరొక ఎత్తు. నేటి పోటీ ప్రపంచంలో విజయానికి అసలైన నిర్వచనం హోదా కాదు, ఆ వ్యక్తి ప్రదర్శించే వినయం. నేను అనే అహంకారం పతనానికి రాజమార్గం అయితే, మనం అనే సమష్టి తత్వమే విజయానికి అసలైన సూత్రమని సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు ప్రగతి చక్రానికి అడ్డుకట్ట అహంకారం అనేది కంటికి కనిపించని ఒక అదృశ్య శత్రువు. ఇది మనిషి విచక్షణను దెబ్బతీస్తుంది. నేను మాత్రమే చేయగలను, నా వల్లే వ్యవస్థ నడుస్తోంది అనే భ్రమలో ఉన్న వ్యక్తి, తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, ఇతరుల సహకారాన్ని గుర్తించలేడు.

నేర్చుకోవడం ఆగిపోతుంది నాకు అంతా తెలుసు అనుకునే అహంకారిలో కొత్త విషయాలు నేర్చుకోవాలనే జ్ఞానం నశిస్తుంది. మార్పును ఆహ్వానించని తత్వం వల్ల కాలక్రమేణా వారు వెనుకబడిపోతారు. నేను అన్న భావన పెరిగే కొద్దీ బంధాలు బలహీనపడతాయి. అహంకారి చుట్టూ జనం ఉన్నా, ఆత్మీయులు ఉండరు. చివరికి శిఖరాగ్రాన నిలిచినా, అక్కడ ఆ విజయాన్ని పంచుకోవడానికి ఎవరూ లేక మనిషి మానసికంగా కుంగిపోతాడు. విజయం అనేది ఎప్పుడూ ఒక వ్యక్తికి అబ్బే వరం కాదు, అది అనేక మంది కృషి, త్యాగాల కలయిక. తన గెలుపులో ఇతరుల పాత్రను గుర్తించే మనిషికే సమాజంలో శాశ్వతమైన గౌరవం దక్కుతుంది.

సమష్టి శక్తితో అద్భుతాలు: పది మంది ఆలోచనలు, వేర్వేరు నైపుణ్యాలు కలిస్తేనే ఒక అద్భుతమైన ఆవిష్కరణ పుడుతుంది. ఐక్యత ఉన్న చోట అసాధ్యమైన లక్ష్యాలు కూడా సులభతరం అవుతాయి. తనను తాను తగ్గించుకుని, ఇతరులను ప్రోత్సహించే వ్యక్తే నిజమైన నాయకుడు. తన గెలుపును పది మందితో పంచుకునే వ్యక్తిని ప్రపంచం చిరకాలం గుర్తుంచుకుంటుంది. ప్రకృతిలో ఒక గొప్ప పాఠం ఉంది. చెట్టుకు కాయలు పెరిగే కొద్దీ అది వినయంతో నేల వైపు వంగుతుంది. మనిషి కూడా అంతే. జ్ఞానం, హోదా, సంపద పెరిగే కొద్దీ మరింత వినయాన్ని ప్రదర్శించాలి. ఎదుటివారి కష్టాన్ని గుర్తించే మానవత్వం, తనను తాను తగ్గించుకునే సంస్కారం ఉన్నప్పుడే ఆ ఎదుగుదలకు ఒక పరిపూర్ణత లభిస్తుంది.

అన్ని రంగాల్లో రాణించాలనుకునే ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన పరమ సత్యం ఒక్కటే అహం పతనానికి నాంది.. వినయం విజయానికి పునాది. అహాన్ని వీడిన రోజే అసలైన అభివృద్ధి మొదలవుతుంది.



సీనియర్ జర్నలిస్ట్ బిర్రు కరుణాకర్
9701249103

# చివరి రోజు భారీగా నామినేషన్ లు

## -ర్యాలీలుగా వచ్చి నామినేషన్ లు వేసిన అభ్యర్థులు

**స్టేషన్ ఘన్ పూర్ / జనవరి 30(జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల సంద ర్భంగా వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ నుండి 2,3,4,5వ వార్డు కౌన్సిలర్ లు గా గుర్రం హరినాథ్, గుర్రం హైమ రమేష్, బుర్ల శంకర్, కొంతం రజిత శ్రీనివా స్, భారీ ర్యాలీ తో వచ్చి నామినేషన్ లు వేశారు. కాంగ్రెస్ నుండి 11వ వార్డు కౌన్సిలర్ గా నీల రాజమ్మ గట్టయ్య, 15 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా బొల్లు లక్ష్మి భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. 6వ వార్డు వ వార్డు కౌన్సిలర్



అభ్యర్థిగా చేపూరి ప్రభాకర్ వేశారు. అదేవిధంగా బిజేపి నుండి 5 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పాలకుర్తి రాధిక సోమ శేఖర్ భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. బిఆర్ ఎస్ నుండి 11వ వార్డ్ కౌన్సిలర్ గా గట్టు రమ శ్రీనివాస్ (బంగ్లా),18 వ వార్డు నుండి ఎండి జబ్బర్,14వ వార్డు కౌన్సి లర్ అభ్యర్థిగా మారేడుపాక రమాదేవి, సిపిఎం 10 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా చిలుముల సరితా భాస్కర్, డి ఎస్ పి 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బాస్కుల నాగరాజు, తదితర అభ్యర్థు లు పెద్ద ఎత్తున నామినేషన్ వేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

## .చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు

**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 30 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలోభాగంగా 16, 17,18 వార్డ్ ల ఇంచార్జ్,చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఆధ్వ ర్యంలో మూడు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు గా నామినేషన్ దాఖలుసమర్పించడానికి బారిర్యాలీ తో బయలుదేరి నామినేషన్ వేశారు. ఈ కార్యక్ర మంలో చిల్పూర్ మండలం అధ్యక్షుడు గడ్డమీధీ సురేష్, మాజీ జెడ్పిటిసి స్వామి నాయక్, మల్కా పూర్ సర్పంచ్ మల్లారెడ్డి, పల్లగుట్ట సర్పంచ్ నర సింహారెడ్డి, చిల్పూర్



మండల యూత్ అధ్యక్షుడు ఇసురం రాజు, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఐలపాక మనోజ్ కుమార్, మూడు వార్డులకౌన్సిలర్ అభ్యర్థులు,నియోజకవర్గనాయ కులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం -నెక్కొండ మండల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్

**నెక్కొండ/జనవరి 30 (జర్నలిస్ట్ వార్త);** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ముదిగొండ గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ పొన్నం రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కులు, విధులు,బాధ్యతలను ప్రజలు మరువరాదని, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపడాలని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని,




పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు, అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగినది, కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఘనంగా సన్మానించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ షఫిక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హేమలత, హెచ్ డబ్ల్యు ఓ ఎన్ రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాశీకాల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈజినల్ వెంకన్న, టీఎం జాక్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంచర్ల యాకన్న, సీసీ మోహన్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్,ఆశ వర్కర్ ఆర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్ పి విజయ లలిత, సిసి రవీందర్,వివో ఏ దేవేందర్ వార్డ్ నెంబర్ జన్ను అశోక్,,గ్రామ పంచాయతీ సిబ్బంది కొర్లపాటి బాబు, ఓరుగంటి ప్రమీల, ఓరుగంటి యాకూబ్, ఎండి బషీర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు

# ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యం

## కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య

**స్టేషన్ ఘన్పూర్/ జనవరి 30 (జర్నలిస్ట్ వార్త) :** తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందజేస్తూ ప్రజా సమస్య లను పరిష్కరించడమేలక్ష్యంగా పనిచేస్తానని 11 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నిక ల సందర్భంగా శుక్రవారం 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా నీల రాజమ్మ గట్టయ్య సుమారు 400 మంది తో భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఆశీర్వ దించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు.



**బయ్యారం/జనవరి 30(జర్నలిస్ట్ వార్త);** మండల కేంద్రంలోని గాంధీ సెంటర్, బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్ నాయక్, కొత్త పేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి సర్పంచు లు గాంధీజీకీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి మరింత అవసరమని, గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. ప్రతి పౌరుడు గాంధీజీ ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముసలయ్య, టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, జనార్ధన్,గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి , ఉపసర్పంచ్ రావి వీరభద్రం ,వార్డ్ నెంబర్ లు చల్లా సురేష్ , రాంబాబు, భూక్యా శ్రీను , తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటేసిన తండ్రి ,ఇద్దరు కుమారులు.



**బయ్యారం/జనవరి 30(జర్నలిస్ట్ వార్త);** తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న బార్ కౌన్సిల్ సభ్యుల ఎంపికకు నిర్వహిస్తున్న ఎన్నికల్లో శుక్రవారం బయ్యారం మండలానికి చెందిన గుగులోత్ కిషన్ నాయక్,వారి కుమారులు విక్రమ్ రాజు నాయక్,పృథ్వి రాజు నాయక్ ఓకే ఇంట్లో ముగ్గురు హైదరాబాద్ హైకోర్టు ఆవరణలో 12వ బూత్ లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఈ సందర్బంగా కిషన్ నాయక్ మాట్లాడుతు అల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామ్ అర్హత సాధించిన వారికే మాత్రమే ఓటు హక్కు ఉంటుందని నేను, నా ఇద్దరు కుమారులు ఈ ఎగ్జామ్ అర్హత సాధించి ఓటు హక్కు వినియోగించు కున్నామన్నారు.మండలంలో ఓకే ఇంట్లో ముగ్గురు న్యాయవాదులు ఉండడం అరుదుగా జరుగుతుందని, ఇలా ముగ్గురు కలిసి ఓటయ్యడం పట్ల తండ్రి కిషన్ నాయక్ పుత్రోత్సహంతో తన్మయం చెందారు.

# ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపితే కఠిన చర్యలు

## పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి

**పర్వతగిరి/జనవరి30(జర్నలిస్ట్ వార్త);** ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల చులకన భావం వీడి, అందరినీ సమాన గౌరవంతో చూడాలని, వివక్ష ప్రదర్శిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని జమాల్పూర్ గ్రామంలో సర్పంచ్ జున్ను కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ సభ్యులు కంజర్ల రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల రక్షణకు సోషల్ వెల్ఫేర్ కమిషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అవకాశాలను వాడుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.



# కొత్తపేటలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సీఐ రవీందర్.



**బయ్యారం/జనవరి 30(జర్నలిస్ట్ వార్త);** క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు.కొత్తపేట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు.ఈ పోటీల గురించి కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్, ఎస్ఐ తిరుపతి, ప్రవీణ్ నాయక్ కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,ఉపసర్పంచ్ రావి వీరభద్రం,వార్డ్ సభ్యులు చల్లా సురేష్,బొమ్మకంటి రాంబాబు,భూకే శ్రీను,స్వరూప, కిషన్,నాగమ్మ,మదన్,బుర్ర దుర్గారావు,రఘుపతి,ప్రశాంత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవతో పాటు విజయం సాధించాలి

## ఎన్.ఎస్. ఎస్ ప్రశాంత్ సందేశం







**ధర్మసాగర్/ హనుమకొండ బ్యూరో 30( జర్నలిస్ట్ వార్త)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఎల్కుర్తి గ్రామంలో జరుగుతున్న ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఐదో రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. శిబిరంలో భాగంగా ఉదయం యు.పి.ఎస్ ఎల్కుర్తి పాఠశాల ఆవరణతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేపట్టారు. పాఠశాలకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అవగాహన సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు ప్రశాంత్ పాల్గొని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజ సేవతో పాటు వ్యక్తిగత విజయం సాధించడమే ఎన్.ఎస్.ఎస్ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో ముందుండాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్య స్పష్టతతో ముందుకు సాగాలని సూచించారు.వివిధ స్థాయిల్లో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరిస్తూ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మిగతా విద్యార్థుల కంటే పోటీ ప్రపంచంలో నిలబడి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంచి అలవాట్లు, సద్గుణాలు, చదువుపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తు బంగారమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రాజ్ కుమార్‌తో పాటు అధ్యాపకులు రాజేందర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేసవి ముందే నీటి ఎద్దడికి చెక్

## ధర్మసాగర్‌లో చేతి పంపుల రిపేర్ పనులు పరిశీలించిన సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా



**ధర్మసాగర్/ జనవరి 30 హనుమకొండ బ్యూరో (జర్నలిస్టు వార్త)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామంలో రానున్న వేసవి కాలంలో త్రాగునీటి కొరత తలెత్తకుండా గ్రామ పాలకవర్గం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. వేసవిలో గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రామంలోని కీలక ప్రాంతాల్లో ఉన్న చేతి పంపులు, బోర్లను రిపేర్ చేసి నీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.ఈ క్రమంలో మోడల్ కాలనీలో ఒక చేతి పంపు, బొడ్రాయి సమీపంలో మరో చేతి పంపును పూర్తిగా రిపేర్ చేసి బోర్ నీటిని వినియోగంలోకి తెచ్చారు. ఈ పనులను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిపేర్ చేసిన పంపుల ద్వారా నీరు సక్రమంగా వస్తున్నదీ లేదీ స్వయంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ





సందర్భంగా సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ, "వేసవి కాలంలో గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామంలో ఉన్న అన్ని బోర్లు, చేతి పంపులను పరిశీలించి అవసరమైన చోట రిపేర్ పనులు చేపడుతున్నాం. త్రాగునీటి కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు.అలాగే వేసవిలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తామని, అవసరమైతే అదనపు చర్యలు కూడా తీసుకుంటామని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా ధర్మసాగర్ గ్రామ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్లు, పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పనుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# పని భారమైపాయె.. పస్తులు తప్పకపాయె!

## జీతభత్యాలు ఇవ్వండి - పనిచేయించుకోండి -బిల్లుపాడు మల్టీపర్పస్ వర్కర్ల ఆవేదన



**తల్లాడ/బిల్లుపాడు (జర్నలిస్ట్ వార్త):**

రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు మావి. ఊరంతా శుభ్రంగా ఉంచేందుకు మేము పడుతున్న కష్టం ఊరి జనం చూస్తున్నారు కానీ, మా కడుపు మంటను మాత్రం పాలకులు చూడటం లేదు అంటూ తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ మల్టీపర్పస్ వర్కర్లు కన్నీరు మున్నీరవుతున్నారు. ఒకవైపు విపరీతమైన పని భారం, మరోవైపు నెలల తరబడి అందని వేతనాలతో తాము నరకయాతన అనుభవిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మురికి కూపాల్లో శ్రమ.. మొండి చేయి చూపుతున్న జీతాలు**

గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా, పేరుకుపోయిన డ్రైనేజీ పూడికలను తొలగించే బాధ్యతను మల్టీపర్పస్ వర్కర్లు భుజాన వేసుకున్నారు. ప్రాణాలకు తెగించి మురికి కాలువలలో దిగి శుభ్రం చేస్తున్న వీరికి, ఫలితం మాత్రం శూన్యంగా మారింది. పని ఉంటే చాలు మమ్మల్ని పిలుస్తారు. కానీ జీతం అడిగితే మాత్రం దాటవేస్తున్నారు అని కార్మికులు వాపోతున్నారు.

**రోడ్డున పడ్డ కుటుంబాలు**

నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో, జీతాలు రాక అప్పులు పుట్టక, తమ పిల్లల చదువులు, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేక రోడ్డున పడవలసిన పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన చెందుతున్నారు.

**మా కష్టం మాకు ఇవ్వండి..**

అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, పనిచేయించుకుంటున్న అధికారులు వేతనాలు ఇవ్వడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి**

ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, తమకు రావలసిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, పనికి తగ్గ ప్రతిఫలం అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని బిల్లుపాడు గ్రామ మల్టీపర్పస్ వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు

# అక్క పై తమ్ముడు,తమ్ముని భార్య దాడి.

## న్యాయం చేయాలని వేడుకోలు.

**బయ్యారం/జనవరి 30( జర్నలిస్ట్ వార్త):**

మండలంలోని రోజు రోజుకి కుటుంబ బంధాలు బంధుత్వాలు మంట కలిసి పోతున్నాయి. అలాంటి సంఘటనే మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే వల్లేపల్లి పద్మ తన తల్లి దండ్రులు కొల్ల విజయ ,సుశీల ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు బ్రతికున్నన్ని రోజులు తమ కూతుళ్ళే సర్వసం అనుకుని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి, కొడుకు ప్రత్యక్షమయ్యాడు. ఈనెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా



తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు అతని భార్య అజిత ఇద్దరు కలిసి ఆమెపై దాడి చేసినట్లు బాధితురాలు వల్లేపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్నీ బయటపడవేసి చేతులు కాళ్లు విరిచి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ దాడిలో పక్కటెముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు, ఈ దాడి మరింత కుంగదీసిందని , భర్తకు దూరమై 42 సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దనే జీవన జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తమ్ముడు కర్కషత్వంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేసింది. తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంతెంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి పరమపదించారని దాని ప్రకారమే నడుచుకుంటానని నాపై దాడి చేసిన వారి పట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది. దీనిపై దాడి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ సేవా హృదయం : 350 మందికి అన్నదానం

## లయన్స్ క్లబ్ సేవలకు పలువురు అధికారుల ప్రశంసలు





**సత్తుపల్లి/జనవరి 30 (జర్నలిస్ట్ వార్త):**

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చీఫ్ మినిస్టర్స్ కప్" క్రీడా పోటీలు శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో ప్రారంభమయ్యాయి.

సత్తుపల్లి పట్టణ స్థాయి పోటీలకు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 350 మందికి మధ్యాహ్న అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్, మందపాటి ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ పసుపులేటి నాగేశ్వరరావు, క్లబ్ బాధ్యులు గంధ్ర సోమిరెడ్డి, ఎం.ఎస్.ఎన్.వి. రమణ, ఎస్.కే. వలి, మిద్దె శ్రీను, సలీం తదితరులు పాల్గొని విద్యార్థులకు భోజన సేవలు అందించారు.

ఆకలితో ఉన్నవారికి అవసరమైనప్పుడు ఎప్పుడూ ముందుండి అన్నదానం చేస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ సేవలను ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావుతో పాటు క్రీడల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

# రఘుపతి రాఘవ రాజారాం

## గాంధీజీ మార్గంలో విశ్వశాంతి విద్యార్థుల ప్రతిజ్ఞ







**సత్తుపల్లి/జనవరి 30 (జర్నలిస్ట్ వార్త):**

భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా విశ్వశాంతి విద్యాసంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం, జాతీయ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తామని, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాన్ని అనుసరిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

జనవరి 30న నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీజీ జీవితం, తత్వం, సందేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కొద్దిసేపు మౌనం పాటించి భారత జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు. తదనంతరం గాంధీజీకి అత్యంత ఇష్టమైన "రఘుపతి రాఘవ రాజారాండపతిత పావన సీతారాండఈశ్వర అల్లా తేరే నాండసబ్ కో సన్మతి దే భగవాన్డ"అనే భజనను విద్యార్థులు ఆలపించారు. ఈ భజన ద్వారా మతసామరస్యం, సత్యం, శాంతి, అహింస విలువలను విద్యార్థులకు మరింతగా బోధించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,



ఉపాధ్యాయులు పాల్గొని గాంధీజీ ఆశయాలను స్మరించుకోవడం ద్వారా జాతీయ ఐక్యత, శాంతి సందేశాన్ని సమాజానికి చాటారు

